సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,3 జనవరి 2024


# రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న సిఎం జగన్

ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు




**కైకలూరు, మేజర్‌న్యూస్:** ప్రజలందరు పూర్తి ఆరోగ్యంగా ఉండటానికి నిరంతర ప్రక్రియగా జగనన్న ఆరోగ్య సురక్ష కొనసాగిస్తూ ఈ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మారుస్తూ, భారతదేశంలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న జగన్‌కి మీతరుపున,నాతరుపున,వైయస్ఆర్ కుటుంబ సభ్యులు తరుపున ధన్యవాదములు, కృతజ్ఞతలని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కైకలూరు మండలం పల్లివాడ గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామ సచివాలయం నందు జరుగుతున్న 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పాల్గొని ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కౌంటర్ లను ప్రారంభించారు. అన్నిరకాలుగా సేవలు అందిస్తున్న ప్రియతమ ముఖ్య మంత్రి జగన్ ని మరల మీరందరు ఆశీర్వదించాలని కోరారు. తొలుత మాజీ గ్రామ సర్పంచ్ దుట్టా మోహన్ మనముందు లేకుండా దివికేగినా ఆయన చేసిన కృషి కిగాను సభలో 2 ని.లు మౌనంపాటించి జోహార్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జిల్లా సంయుక్త కార్యదర్శి మహ్మద్ జహీర్, సర్పంచ్ దుట్టా మణి, ఎంపీటీసీ బంటుమిల్లి సాదు కైకలూరు సర్పంచి దానం మేరీ నవరత్నకుమారి,వరాహపట్నం సర్పంచ్ ఉప్పలపాటి నాగమణి.సచివాలయం కన్వీనర్లు ఎంపీడీవో,ఏలూరు వైద్యులు, పీహెచ్సి వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మళ్లీ 'తెల్లం'కే పోలవరం వైసీపీ ఛాన్స్

ఎమ్మెల్యే బాలరాజు భార్య రాజ్యలక్ష్మికి సీటు ఖరారు
ఉమ్మడి ప.గో.జిల్లాలో తొలి సీటు
ప్రకటించిన పార్టీ నేతలు బొత్స, సజ్జల
ఇప్పటికే 4 సార్లు గెలిచిన బాలరాజు





**ఏలూరు,సూర్య బ్యూరో:** అధికార వైఎస్ఆర్సిపి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల మార్పుల, చేర్పుల్లో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న 15 అసెంబ్లీ స్థానాలకు గాను ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిధిలో ఉన్న పోలవరం ఎస్టీ రిజర్వుడ్ స్థానం నుండి తొలిసీటుఅధికారికంగాఖరారు చేసిప్రకటించింది. ఆ సీటు వైసీపీ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్. టి శాసనసభ కమిటీ చైర్మన్ తెల్లం బాలరాజు భార్య తెల్లం రాజ్యలక్ష్మికి ఖరారు చేస్తూ మంగళవారం రాత్రి పార్టీ ముఖ్యనేతలు మంత్రి బొత్స సత్య నారాయణ, సజ్జలరామకృష్ణారెడ్డి తదితరులు పగటించారు. వైసిపి పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సుదీర్ఘ కసరత్తులో భాగంగా జిల్లాలో తొలి సీటును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన స్థానాల్లో కూడా అభ్యర్థుల మార్పులు చేర్పులు ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

తొలుత బాలరాజుకు రాజ్యసభ సీటు కేటాయిస్తారనే వార్తలువెలువడ్డాయి. ముఖ్యమంత్రి జగన్ ని కలిసిన తర్వాత ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పార్టీ కార్యక్రమాల్లో తన పని తాను చేసుకుంటున్నారు. సీటు మార్పుపై మౌనంగానే ఉన్నారు. తనకు సీటు మళ్లీ దక్కుతుందనే ధీమాతో ఉన్నారు. ఒకవేళ మార్పు తప్పదని పార్టీ అధినాయకత్వం భావిస్తే, సర్వేలో తనకు మార్కులు తగ్గినట్టు భావిస్తే తన భార్య రాజ్యలక్ష్మి కి అవకాశం కల్పించాలని బాలరాజు కోరారు. చివరకు పార్టీ అధినేత, సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి బాలరాజు భార్య రాజ్యలక్ష్మికి ఎమ్మెల్యే సీటు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో 27 మంది అభ్యర్థులను మారుస్తూ పార్టీ తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఏలూరు జిల్లా పోలవరం ఎస్టి రిజర్వుడు స్థానంనుండి ఎమ్మెల్యే భార్య తెల్లం రాజ్యలక్ష్మి కి సీటు ఖరారు చేస్తున్నట్టు ప్రకటించారు.కాగా ఎమ్మెల్యేగా తెల్లం బాలరాజు 2004,2009,2012,2019 ఎన్నికయ్యారు.మొదటి రెండుసార్లు కాంగ్రెస్ ఐ అభ్యర్థిగా,గతరెండుపర్యాయాలు వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోలవరం నుండి ఎన్నికయ్యారు. 2014లో ఒకసారి ఓటమి పాలయ్యారు. ఇప్పటికే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన మళ్లీ పోలవరం నుండి తన భార్యకు సీటు సంపాదించారు . గత ఎన్నికల్లో జిల్లాలో 42,070 ఓట్ల భారీ ఆధిక్యంతో బాలరాజు ఎన్నికయ్యారు. వచ్చే ఎన్నికల్లో సీటు మార్పు అనివార్యమైన పరిస్థితుల్లో,మహిళా కోటాలో ఎమ్మెల్యే బాలరాజు ఆయన భార్య తెల్లం రాజ్యలక్ష్మి కి సీటు దక్కించుకున్నారు. కాగా ఈ విషయంపైపోలవరం నియోజకవర్గంలోనూ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లోనూ, రాష్ట్రంలోనిఏజెన్సీ,గిరిజన ప్రాంతాల్లోనూచర్చనీయాంశంగా మారింది. కాగా మంగళవారం రాత్రి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దంపతులను మహిళలు అభినందించిన దృశ్యం చూడవచ్చు.

# అంగన్వాడీలు, సహాయకులు సమ్మె విరమించాలి

- 5లోగా విధులకు హాజరు కాకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు సమ్మె విరమించాలని ఈనెల 5లోగా విధులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్లలో ఇప్పటికే కొన్ని డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడం జరిగిందన్నారు. నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ ప్రతినిధులతో మంత్రుల బృందం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ముఖ్య అధికారులు వివిధ స్థాయిలలో ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు చేసి వారి డిమాండ్లపై సానుకూలంగా స్పందించడంతో పాటు, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న అద్దెలు, కూరగాయల పోపు దినుసులు, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు, నిర్వహణ ఛార్జీలు విడుదల చెయ్యడం జరిగిందన్నారు.వీటితో పాటు అంగన్వాడీ హెల్పర్‌లు అంగన్వాడీ వర్కర్‌ల పదోన్నతి కల్పించేందుకు వయోపరిమితిని పెంపు, టి.ఏ., డి.ఏలు, గరిష్ట వయోపరిమితిని 62 సంవత్సరాలుగా పెంపు, సేవా ముగింపు ప్రయోజనం రూ.10 వేలు నుండి రూ.40 వేలుకు పెంపు ఉత్తర్వులు జారీ, అద్దెలు, నీరు, విద్యుత్ ఛార్జీలు, చీపుర్లు, ఫినాయిల్ మొదలైన వాటి కోసం నిధుల విడుదల,అంతేకాకుండా 2019 నుండి అంగన్వాడీ వర్కర్ల జీతాలను రూ.11 వేల500లకు, మినీ అంగన్వాడీ జీతాలను రూ.7వేలకు, అంగన్వాడీ హెల్పర్ల జీతాలను రూ.7వేలకు పెంపుదల, 2013సం.తరువాత తొలిసారిగా పదోన్నతలు కల్పించడం, సూపర్వైజర్ పోస్టులకు పరీక్షల వయోపరిమితి 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచడం జరిగిందన్నారు. వివిధ సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి డిబీటి ద్వారా నగదు బదిలీ చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది నుండి రెండు లక్షల రూపాయలు వరకు ప్రమాద బీమా ప్రయోజనం కల్పించడం జరిగిందన్నారు. గర్భవతులకు, బాలింతలకు,పిల్లలకు గతంలో వండి ఇచ్చే ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని టేక్ హెూమ్ రేషన్ పద్ధతిని కూడా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు .ప్రజాప్రయోజనాలదృష్ట్యా సేవలను కొనసాగించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు.సమ్మె కారణంగాబాలింతలు,గర్భిణీస్త్రీలు, పసిపిల్లలు పౌష్టికాహారం అందక ఇబ్బందులను పడుతున్నారని, ప్రజలలో భాగమైన మీరు ఈ విషయాన్ని గుర్తుంచుకొని వెంటనే సమ్మె విరమించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## చీఫ్ సెక్రటరీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :**నూతన సంవత్సరం సందర్భంగా విజయవాడ చీఫ్‌సెక్రటరీ క్యాంప్ కార్యాలయం నందు సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పూల మొక్క అందజేసి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్‌ను కలిసిన ఈవో వేంద్ర త్రినాధరావు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకట్ ను సోమవారం ఉదయం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి స్వామివారి దుశాల్వాను కప్పి ప్రసాదాలను, పుష్పగుత్యాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో ఏఈఓ వాసు ఆలయ సిబ్బంది ఉన్నారు

## దున్నపోతుకు వినతిపత్రంతో అంగన్వాడీల వినూత్న నిరసన



పెదవేగి,మేజర్‌న్యూస్ : సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకుంది. మూడువారాలుగా సమ్మె చేస్తున్నా సీఎంలో స్పందన లేకపోవడంతో విసిగిన అంగన్వాడీలు తమ నిరసనను వినూత్నంగా వ్యక్తంచేశారు. సమ్మె శిబిరంనుంచి సమీపంలో ఉన్న పశువుల కొట్టం దగ్గరకు వెళ్ళి తమ సమస్యలకు సం బంధించిన వినతిపత్రాన్ని దున్నపోతుకు అందించారు. ఈ విధంగా చేస్తేనైనా సీఎం జగన్లో మార్పు వస్తుందేమోననే ఆశతో ఇలా చేశామని అంగన్వాడీలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటియూ పెదవేగి మండల అధ్యక్షుడు వి.ప్రసాద్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు 22 రోజులుగా సమ్మె చేస్తున్నా సీఎం, మంత్రులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. చర్చలు అంటూ బూటకపు మాటలతో దగా చేస్తున్నారని, న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

ఏదో చేస్తామని ఇచ్చిన హామీని మరిచిన జగన్కు ఈ ప్రధమైన నిరసనతో కళ్ళు తెరుచుకుంటాయేమోనని అను ఆయన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు కృష్ణవేణి, బేబీరాణి, త్రివేణి, నిర్మల, నాగమణి, ప్రభావతి, సూర్యకుమారి, నిర్మలజ్యోతి కదితరులు పాల్గొన్నారు.

# 19న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు నాందిగా జన్ భాగీదరి

- జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాల నిర్వహణకు సన్నాహాలు
- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్




**ఏలూరు, మేజర్ న్యూస్ :** విజయవాడలో ఈనెల 19వ తేదీన డా. బి.ఆర్. అంభేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు నాందిగా ఏలూరు జిల్లాలో ఈనెల 5వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే జన్ భాగీదరి కార్యక్రమంవిజయవంతం చేసేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం ఏలూరు కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జన్ భాగీదరి కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిగింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విజయవాడలో ఈనెల 19వతేదీన125అడుగుల డా.బి.ఆర్.అంభేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు నాందిగా జిల్లాలో ఈనెల 5వ తేదీ శుక్రవారం కాలేజిస్థాయిలో,6వతేదీశనివారంజిల్లాస్థాయిలో విద్యార్థులకు వకృత్వం, వ్యాసరచన, పేయింటింగ్,క్విజ్, తదితర అంశాలపైపోటీలను నిర్వహించాలని ఆర్ఐఓ,డిఇఓలను కలెక్టర్ ఆదేశించారు. తప్పనిసరిగా ఈపోటీల్లో ప్రతికళాశాలనుండి విద్యార్థులు పాల్గొనేలా శ్రద్ధ వహించాలన్నారు.ఈనెల 11వ తేదీన ఏలూరు ఇండోర్ స్టేడియంలో డా. బి.ఆర్. అంభేద్కర్ జీవిత సంగ్రామంపై ఇతరముఖ్య ఘట్టాలపై జిల్లాస్థాయికన్క్లేవ్(సమావేశం),ఫొటోఎగ్జిబిషన్ నిర్వహించాలన్నారు.అదే విధంగా అదేరోజుమానవహారం,రక్తదానశిబిరం నిర్వహిం చాలన్నారు.అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని డిఆర్ డిఏ పిడి, సోషల్ వెల్ఫేర్ జెడి, డిఐపిఆర్,డిఎంహెచ్ఓ,రెడ్‌క్రాస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 18వ తేదీ ఉదయం 9.00 గంటలకు ఏలూరు ఇండోర్ స్టేడియం నుంచి పాత బస్టాండ్ వరకు మారథాన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సంబంధిత ఏర్పాట్లను డిఎస్‌డిఓ,ఏలూరు మున్సిపల్ కమీషనరు తదితర అధికారులు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల్లో ఉన్న డా.బి.ఆర్.అంభేద్కర్ విగ్రహాలను శుభ్రపరచి,ఏమైనా చిన్న మరమ్మత్తులు ఉంటే చేసి పెయింటింగ్ వేసే కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదీలోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని డిపిఓ, జెడ్పి సిఇఓ, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 17వ తేదీన డా. బి.ఆర్. అంభేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ ప్రతిజ్ఞ చేసే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇదే సందర్భంలో అక్కడఏర్పాటుచేసేఫ్లెక్స్‌లపైసంతకాలు సేకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జన్ భాగీదరి కార్యక్రమంలో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.ఈనెల 19వ తేదీన విజయవాడలో డా. బి.ఆర్. అంభేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా ఆరోజు అన్ని శాఖల అధికారులు తమసెల్ ఫోన్‌లో డా.బి.ఆర్.అంభేద్కర్ చిత్రపటాన్ని డిపిగాపెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసేందుకు ప్రతిరోజుసంబంధిత అధికారులతో పర్యవేక్షించాలని జిల్లా రెవిన్యూ అధికారిని కలెక్టర్ అదేశించారు. జిల్లాజాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ జన్ భాగీదరి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.ఆయాకార్యక్రమాల వారీగా రూపొందించి షెడ్యూల్ ను పటిష్టవంతంగా అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిఎం.వెంకటేశ్వర్లు,డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు,డిఆర్డిఏపిడి డా.ఆర్.విజయరాజు, డిఇఓశ్యామ్‌సుందర్,మెప్మాపిడిఇమ్మానియేల్,ఆర్ఐఓ కె.చంద్రశేఖర్,ఇన్‌చార్జిడిఎంహెచ్ఓ డా.నాగేశ్వరరావు, మున్సిపల్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ,డిఎస్‌డిఓ డి.శ్రీనివాసరావు,డిపిఆర్ఓ ఆర్.వి.ఎస్. రామచంద్రరావు,పలువురుమున్సిపల్‌కమీషనర్లు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

- కలిగొట్లలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



**ఉండి, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిప్రశాంతి తెలిపారు.మంగళవారం ఉండి మండలం కలిగొట్ల గ్రామంలో జగనన్నఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని రాష్ట్ర నోడల్ అధికారి జె.విజయలక్ష్మితో కలిసి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి లాంఛనంగా ప్రారంభించారు. మెడికల్ క్యాంపు నందు రూమ్ లు, కంప్యూటరు డేటా సెంటరును,హెల్ప్‌డెస్క్,రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందు లిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్ తదితర వాటిని జిల్లా కలెక్టరు పరిశీలించారు.తొలి రోజు ఎంత మంది వైద్య సేవలు కోసం వచ్చారని ఆమె అడిగి తెలుసు కున్నారు. వైద్య సేవలు పొందడానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందరికీ ఉన్నాయా, ఇదివరకు రూ.5 లక్షలకు మాత్రమే వైద్యం అందే అవకాశం ఉండేదని, ఇప్పుడు ఒక కుటుంబానికి రూ.25 లక్షలవైద్యం పొందవచ్చునని జిల్లా కలెక్టరు ప్రజలకు వివరించారు.ప్రతిఒక్కరూఆరోగ్యశ్రీయాప్‌డౌన్లోడ్ చేసుకోవాలని అత్యవసర పరిస్థితుల్లో యాప్ చాలా ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టరు వారికి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఆరోగ్యంతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని ఆమె అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని జనవరి 02 నుండి 6 నెలల పాటు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతి మండలంలో వారానికో క్యాంపు జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో మంగళ, శుక్రవారాల్లోను, పట్టణ ప్రాంతాల్లో బుధ,గురువారాల్లో జరుగుతుందనిఆమెతెలిపారు. ఈ క్యాంపులలో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులుతో పాటు నలుగురు వైద్యాధికారులు ఉంటారని ఆమె తెలిపారు. వెల్నెస్ కేంద్రాల్లో జరుగు ఈ క్యాంపుల కోసం రిజిస్ట్రేషన్ కౌంటర్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో 92 రకాల మందులను, పట్టణ ప్రాంతాల్లో 187 రకాల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ క్యాంపులలో 14 రకాల పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆశా వర్కర్లు, ఎఎన్ యంలు, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి అవగాహన కలిగించి ఎక్కువ మంది ప్రజలు నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి.మహేశ్వరరావు, తహాశీల్దారు ఏడిద శ్రీనివాస్, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్



**భీమడోలు,మేజర్ న్యూస్:** మన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువచ్చారు దానిలో భాగంగా ఉజ్వల యోజన పథకం ఇది పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుంది ప్రతి మహిళా కూడా పొగ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షతో ఓపథకాన్ని చేపట్టడం జరిగింది దానిలో భాగంగా ఈరోజు భీమడోలు మండలంలో హెచ్‌పి గ్యాస్ కంపెనీ దగ్గర సూరప్పగూడెంమరియుభీమడోలుగ్రామాలకు సంబంధించిన మహిళలకు బీజేపి మండల అధ్యక్షులు ప్రవీణ్ పటేల్ మరియు జిల్లా సెక్రెటరీ శ్రీమతి మామిడిపల్లి కృష్ణకుమారి చేతుల మీద 6000 రూపాయలు విలువచేసే పొయ్య మరియు బండ ఉజ్వల యోజన పథకంద్వారా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరు నగరంలో 144 సెక్షన్

**ఏలూరుకార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఏలూరు నగరంలో 144 సెక్షన్‌ను విధిస్తూ తహాశీల్దార్ బి.సోమశేఖర రావు ఉత్తర్వులు జారీచేశారు. బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు కలెక్టరేట్ ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి 3వ తేదీ బుధవారం రాత్రి 11.00 గంటల వరకు ఈ 144 సెక్షన్ అమలులో ఉంటుంది. నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండటానికి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తహాశీల్దార్ తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఆర్డీవో



**భీమడోలు,మేజర్‌న్యూస్:**ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని ఏలూరు ఆర్డీవో ఖాజావలీ కోరారు. మంగళవారం తన భీమడోలు పర్యటన భాగంగా ఆర్డీవో భీమడోలు హైస్కూల్లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కొనసాగుతున్న తీరును పరిశీలించారు. ఇదే క్రమంలో అక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీల్లో వ్యక్తిగతంగా పాల్గొని బ్యాటింగ్ చేశారు. క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో భీమడోలు తహసిల్దార్ ఎం. ఇందిరాగాంధీ పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని రాళ్లకుంట గ్రామంలో కృష్ణ మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహక బహుమతులను కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రాళ్ళకుంట పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక లక్ష 50 వేల పాడి రైతుల కుటుంబల సమస్త కృష్ణ మిల్క్ యూనియన్ అని రాళ్ళకుంట గ్రామం పరిసరాల్లో పాడి రైతులు నిత్యం కేంద్రానికి వేకువ జామునే స్వచ్ఛమైన పాలను అందించడం ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని తద్వారా లాభాలతో 167 మంది పాడి రైతులకు మూడు లక్షల పదకొండు వేల రూపాయలు తో ప్రెషర్ కుక్కర్లు, మిక్సీలు, తదితరు బహుమతులను పాడి రైతులకు అందించినట్లు ఆయన తెలిపారు.

## దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చిన అంగన్వాడీలు



**పెనుగొండ,మేజర్న్యూస్:**అంగన్వాడీల నిరవధిక సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయము రాక హెచ్చరికలు జారీ చేయడంతో వివిధ రూపాల్లో నిరసన చేశారు. మంగళవారం పెనుగొండ మండలంలో అంగన్వాడీలు జగన్ ఫోటోకు నమస్కరిస్తూ పొర్లు దండాలు పెట్టారు. అలాగే విధులకు హాజరుకావాలని అంగన్వాడీలపై ఒత్తిడి తీసుకురావడంతో దున్నపోతుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల లీడర్ కే.తులసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు వ్యతిరేకంగా చేపట్టే ఏచర్యలై నా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని, సమ్మె 22వ రోజుకు చేరిందని, ఇక నుండి వివిధ రూపాల్లో సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. కే నాగలక్ష్మి, కుసుమే శ్రీదేవి పలువురు పాల్గొన్నారు.

# అర్హుల అందరికీ పెన్షన్‌లు..

ప్రభుత్వ విప్ ముదునూరి



**నర్సాపురం,మేజర్న్యూస్ :** అర్హులైన వారి అందరికీ పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేయనున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.మున్సిపల్టీ పరిధిలో రూ.2,750 నుండి రూ.3 వేలు పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంను ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మంగళవారం ప్రారంభించారు. మున్సిపల్టీ పరిధిలో కొత్తగా అర్హత వచ్చిన103 మంది అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు రూ:3000, రూపాయలు చొప్పున నగదును అందించారు.
ఈ సందర్భంగా స్థానిక కాటన్ పార్క్ లో మున్సిపల్ కమిషనర్ డా కె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రసాదరాజు మాట్లాడుతూ విశ్వాసనీయతకు అర్థం చెబుతూ మానవత్వానికి ప్రతిరూపంగా పెన్షన్ క్రమంగా రూ 2 వేల నుండి రూ: 3వేలకు పెంచుకుంటూ పోతామని జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీని సంపూర్ణంగా నెరవేర్చటం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల ఒకటో తారీకు నుండి 8వ తారీకు వరకు పండుగ వాతావరణం లో పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో17,000, పెన్షన్లు పంపిణీ చేసే వారిని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత 65 సంవత్సరము నుండి 60 సంవత్సరాలకు తగ్గించి 10 వేల మందిని పెంచి 28,000 మందికి అందిస్తున్నామని ఆయన అన్నారు.

పట్టణంలో 4,500 మందికి ఇళ్ల పట్టాలి ఇచ్చి అన్ని మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేసి గృహములను నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గమనించి మరొకసారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ ,వైస్ చైర్ పర్సన్ కామన నాగిని,ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, కౌన్సిలర్లు తాళ్లూరు బాబ్జి , షేక్ బుల్లి మస్తాన్,సోమరాజు భవాని, బర్రె జయరాజు, కేసరి గంగరాజు, మల్లాడి బుజ్జి, అడిదల శ్యామల, సిర్ర కాంతమ్మ,చింతా మాలతి, కస్తూరి ఇందిరాదేవి, కాగిత సత్యవాణిసచివాలయం సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## సురేంద్ర నాథ్ చౌదరిగారి మరణం పార్టీకి తీరని లోటు



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: మండలంలోని తిమ్మాపురం పంచాయతీలో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఘంటా సురేంద్రనాథ్ చౌదరి అనారోగ్యంతో నిన్న మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, మాజీ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మంగళవారం ఉదయం ఆయన పార్థీవదేహంపై తెలుగుదేశం పార్టీ జెండాపతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఘంటా బాబ్జీఘంటానాని,పోలిన లక్ష్మీనారాయణ, యేపూరి దాలయ్య, తూంపాటిపద్మవరప్రసాద్,ఘంటా అచ్యుతరామయ్య, వాసిరెడ్డి రామకృష్ణ,గరిమెళ్ళ మురళి, వాసిరెడ్డి ప్రవీణ్ కుమర్, పొనుకుమాటి శ్రీ సంధ్య, ఆచంట మోహన మురళి,వాసిరెడ్డి సునీల్, కొత్తపల్లి సుబ్బారావు,ఆచంట నాని, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కుప్పలతో నిండిన గ్రామపంచాయతీ





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల గ్రామ పంచాయతీ చెత్త కుప్పలతో భక్తులను స్వాగతిస్తుంది.నిత్యం వేలాదిమంది భక్తులు దేవాలయానికి వస్తూ ఉంటారు. గ్రామంలోని డ్రైనేజీలు పూడిక తీయక పోవడంతో మురుగునీరు దుర్వాసనతో రోడ్లపై ప్రవహిస్తుంది. అలాగే వందల సంఖ్యలో గ్రామ సింహాలు వీధులలో స్వైర విహారం చేస్తున్నాయి. పదుల సంఖ్యలో శునకాలకు వ్యాధి సోకి వాటి నుండి చెడువాసనతో తిరుగుతున్నాయి వాటి నుండి ప్రజలకు సోకుతా యేమో అని భయాందోళన చెందుతున్నారు.కాని పట్టించుకున్న నాధుడే లేడు సుమారు 5వేల మంది జనాభా కలిగిన మేజర్ పంచాయతీ అయి ఉండి ప్రజలకు కనీసం త్రాగునీరు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు ఎన్నిసార్లు అధికారులకు సమస్యలపై విన్నపించుకున్న స్పందన లేదంటున్న పంచాయతీ బోర్డు సభ్యులు దేశంలోని కరోనా కేసులు తిరుగుతున్నాయని వార్తలు వింటున్నా అధికారులు స్పందించడం లేదు కరోనా వైరస్ బారి పడతమేమో అని గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

## నాదెండ్లను కలిసిన చాగంటి మురళి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదివారం కలిశారు. గుంటూరు జిల్లా తెనాలిలోని నాదెండ్ల నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన కలిసి రాబోయే ఎన్నికలలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని భీమా వ్యక్తం చేసినట్టు మురళి తెలిపారు. ఎన్నికలలో కలిసి వచ్చే వారందరినీ పార్టీలోకి ఆహ్వానించాలని,రాష్ట్ర ప్రభుత్వ పనితీరు తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని, రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తంచేస్తున్నారని పార్టీ శ్రేణులను మరింత బలోపేతం చేయాలని ఆయన తెలిపినట్టు మురళి అన్నారు. తాడేపల్లిగూడెం ఇంచార్జ్బొలిశెట్టి శ్రీనివాస్, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తదితరులు నాదెండ్లకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## నేటి నుండి జరిగే పురపాలక సమ్మె జయప్రదం చేయాలి



**ఏలూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:**రాష్ట్రంలో పురపాలక సంఘాలలో నగరపాలక సంస్థలలో నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ విభాగం పబ్లిక్ హెల్త్ , ఇంజనీరింగ్ ఉద్యోగ సిబ్బంది కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనవరి మూడో తేదీ నుండి ఏఐటియుసి నాయకత్వంలోనే జేఏసీ సంఘాలు రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని ఏఐటియుసి ఏలూరు జిల్లా గౌరవఅధ్యక్షులు కృష్ణమాచార్యులు తెలిపారు.జనవరి మూడో తేదీనజరగనున్న మున్సిపల్ కార్మికులు సమ్మెను జయప్రదం చేయాలని సమ్మెకు ప్రజలందరూ సహకరించాలని కోరుతూ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో మంగళవారం నాడు బైక్ ర్యాలీ నిర్వహించారు. 2019 ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమ్మె వల్ల ప్రజలకు జరిగే అసౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యతని నాయకులు పేర్కొన్నారు బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఎఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులుడి లక్ష్మణమూర్తి ఏఐటీయూసీ నాయకులు వి.దత్తు, ఎస్ఎ.విసుబ్బారావు, కడుపు కన్నయ్య ,వంశీ.కే.అప్పారావు,సురేష్,నరేష్ ,బంగారు దుర్గాప్రసాద్, తదితరులు నాయకత్వహించారు.

## అయోధ్య అక్షింతలు పంపిణి




**పెనుగొండ, మేజర్న్యూస్:** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా అందజేయబడిన అయోధ్య శ్రీరాముని పూజిత పవిత్ర అక్షింతలు పెనుగొండ మండలంలోని వడలి గ్రామం నందు శ్రీరామ భక్తులు ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణి చేయడం జరిగింది.తొలుత శ్రీ మందాలమ్మ తల్లి దేవాలయం నందు అక్షింతలు ప్యాకింగ్ చేసి, అమ్మవారి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అక్షింతలు, శ్రీరాముని ఆలయ చిత్రపటం, అయోధ్య ఆహ్వాన పత్రం ఇంటింటికి అందజేశారు.ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి విభాగ్ కన్వీనర్ చింతాకుల గోపాలకృష్ణ మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మిస్తున్న ఆలయంలో 22 జనవరి 2024 వ తేదీన గర్భగుడిలో బాలరాముని ప్రాణప్రతిష్ట జరుపబడుచున్న తరుణంలో అదేరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట మధ్య మన దగ్గరలో వున్న దేవాలయంలో భజన, కీర్తన, హారతి, పూజ చేసిన తరువాత శ్రీరామ జయరామ జయజయ రామ అనే విజయ మహామంత్రమును 108 సార్లు జపించడం, వీటితో పాటు హనుమాన్ చాలీసా, సుందరకాండ, శ్రీరామ రక్షా స్తోత్రం వంటివి సామూహికంగా పారాయణం చేయవచ్చునని తెలిపారు. డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసుకొని శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను ప్రత్యక్ష ప్రసారాన్ని సామూహికంగా వీక్షించ వచ్చునని అన్నారు. అంతేగాక సాయంత్రం సూర్యాస్తమయం సమయంలో ఇంటి ముందు దీపావళి పద్ధతిలో దీపాలు వెలిగించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో దొడ్డిపట్ల నాగూరు, సి హెచ్. వెంకటలక్ష్మి, అత్యం శ్రీనివాస్, గుర్రం బాబ్జి, సంకురాత్రి మురళి, అలయ అర్చకులు నాగేశ్వర శర్మ ( నాగు ), శ్రీ మందాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు, హరే శ్రీనివాస భజన మండలి మరియు అగస్తేశ్వర భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఆగడాలలంకలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



భీమడోలు,మేజర్న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష -రెండు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యం, ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు అందుబాటులోకి వచ్చాయని భీమడోలు మండల పరిషత్ అధ్యక్షులు కనమాల రామయ్య తెలిపారు. భీమడోలు మండల స్థాయిలో ఆరోగ్య సురక్ష -రెండు కార్యక్రమాన్ని ఆగడాల లంకలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిబిరం నిర్వహణకు ముందు ఆరోగ్య సిబ్బంది ,ఇతర బాధ్యులు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయమై ఆరా తీశారని, అవసరమైన వారికి వైద్య పరీక్షల కోసం గ్రామ సచివాలయాల స్థాయిలో ఏర్పాటు చేసిన శిబిరానికి రావలసిందిగా ఆహ్వానించారని తెలిపారు. దీనివల్ల ముఖ్యమంత్రి ఆశయాల మేరకు గడపగడపకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులో వచ్చినట్టు వివరించారు.
గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ సునీత( ప్రసూతి వైద్యం) డాక్టర్ రవితేజ (ఎముకల వైద్యం), డాక్టర్ శ్రీ లక్ష్మి (జనరల్ వైద్య సేవలు),కంటివైద్యవైద్య సేవలను ఆప్తమాలిక్ ఆఫీసర్ జె.జె.వెంకటరెడ్డి వైద్య సేవలను అందించారు. శిబిరంలో 491 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. మందులు అవసరమైన వారికి ఫ్యామిలీ డాక్టర్ వాటిని పంపిణీ చేశారు.ఆరోగ్యశ్రీసేవల కోసం రోగనిర్ధారణకు దంత వైద్యానికి ఒకటి , ముక్కు ,చెవి, గొంతు వైద్యానికి ఇద్దరు , గుండె సంబంధిత వైద్యానికి ఒకరు, ఎముకలు చికిత్స కోసం ఒకరు, నేత్ర సంబంధ చికిత్స కోసం ఒకరిని శిబిరం ద్వారా సిఫార్సు చేశారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు, ఆగడాలలంక గ్రామ సర్పంచ్ భలే రాంబాబుతో కలిసి కంటి వెలుగు పథకం ద్వారా మంజూరైన కళ్ళజోళ్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో భీమడోలు మండల పరిషత్ అధికారి సిహెచ్ పద్మావతి దేవి, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మురళి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న న్యాయవాదుల నిరసన




**నర్సాపురం, మేజర్న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నరసాపురంన్యాయవాదులుచేపట్టిననిరసనకొనసాగుతోంది. మంగళవారం కూడా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి కోర్టు బయట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నరసాపురం బార్ అసోసియేషన్ నాయకులు చల్లా దానయ్య నాయుడు, సోడదాసి శ్రీధర్, కొప్పినీడి చిట్టి పద్మజ, దొంగ నరసింహరాజు, పులపర్తి హర్షవర్ధన్, ధనాల ఛాముండేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ హక్కుల చట్టంతో ప్రజల ఆస్తులకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈచట్టం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించే విధంగా ఉందని వారు పేర్కొన్నారు.భూ యాజమాన్య హక్కులను సివిల్ కోర్టులు మాత్రమే నిష్పక్షపాతంగా నిర్ధారిం చగలవని వారు స్పష్టంచేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టంతో వివాదాలను పరిష్కరించే అధికారం నుండి న్యాయస్థానాలను దూరంగా ఉంచారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినచట్టం వల్ల రెవిన్యూ రికార్డులు కూడా తారుమారు అవుతాయన్నారు. ప్రజలకు నష్ట దాయకమైన ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని లేకుంటే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.వెంకటరామారెడ్డి, పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, పోలిశెట్టి వీర వెంకట నారాయణ స్వామి(బాబ్జీ), పొన్నమండ రామారావు, గన్నాబత్తుల మత్స్య వల్లభరావు, రంపా పుల్లాజీ, గోడి సత్యనారాయణ, కోటిపల్లి శ్రీనివాస మూర్తి,చేగొండిగణేశ్వరావు,గునిశెట్టి శ్రీనివాస రావు,పూరెళ్ల శ్రీనివాస్,ఎం.వి.వి.ప్రసాద్,అందేరాజా,కురెళ్ళ సోమ శేఖర్, కొత్తపల్లి రమేష్, నెక్కంటి క్రాంతి కుమార్, సుప్రియ, బసవా నమశివాయ, పోలిశెట్టి వెంకన్న నాయుడు, మేడిది శ్రీమంత్, చెన్నూరి వెంకటేశ్వరరావు, న్యాయవాదుల గుమస్తాల సంఘం నాయకులు ఆశపు మీరయ్య, కామన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ రోజుకు చేరిన న్యాయవాదుల రిలే దీక్ష




**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరులో మంగళవారం జిల్లా కోర్టు సమీపంలో ఏలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని జరుగుతున్న రిలే నిరాహార దీక్ష 10వ రోజుకు చేరింది. దీక్షలో న్యాయవాదులు ఐ ఏ ఎల్ ఏలూరు జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ పరిక్రమతో సముద్ర తీర ప్రాంతాలు, మత్స్యకారులు, అక్వా అభివృద్ధి

### కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాలా






**భీమవరం,మేజర్న్యూస్:** మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధికి కేంద్ర ప్రభుత్వం కృషిచెస్తున్నదని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు పర్షోత్తం రూపాల అన్నారు.కేంద్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలశాఖ మంత్రిపర్షోత్తంరూపాలాకు ఘన స్వాగతం..మంగళవారం ఉండి మండలం వాంద్రం ఆక్వా ట్రేడర్స్ అసోసియేషన్ భవనంకేంద్రమత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి పర్షోత్తం రూపాలాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పల రాజు, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు పుష్పగుచ్ఛంలను అందించి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి బిహెచ్ శ్రీనివాస వర్మ,మాజీ శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, తదితర అధికారులు, పలువురు నాయకులు ఉన్నారు.
తదుపరి ఆక్వా ఎగుమతిదారులు ఆయన ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో అమలులోకి రానున్న మత్స్యకార అభివృద్ధి పథకాలలో మత్స్యకారులకు మేలు జరిగేలా వీటిని చేరుస్తామని హామీ ఇచ్చారు. తదుపరి ఆక్వా రంగంలో సమస్యలపై కేంద్ర మంత్రికి పలువురు తమ ఇబ్బందులు తెలిపారు. ఆక్వా పరిశ్రమలో మేతల ధరలు తగ్గించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. పలు సమస్యలు పరిష్కరించాలంటూ కేంద్ర మంత్రికి వినతి పత్రాలను అందించారు.

మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానిమంత్రి నరేంద్ర మోడీదృష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తామని, జీవనోపాధి మెరుగుపర్చడానికి కృషి చేస్తామని కేంద్ర మత్స్యకార, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తం రూపాలా హామీ ఇచ్చారు. 2030వ సంవత్సరం నాటికి విదేశాలకు రూ.లక్ష కోట్ల విలువైన మత్స్య సంపద ఎగుమతికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే తొమ్మిది రాష్ట్రాలలో పర్యటించి మత్స్యకారుల సమస్యలు సావధానంగా విని వాటి పరిష్కారానికి ప్రణాళికల రూపొందిస్తున్నామన్నారు. అజాదీక అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సాగర్ పరిక్రమ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. మత్స్యకారులనుఆర్థికంగా బలోపేతం చేయడానికి గల అవకాశాలను అంచనా వేసేందుకు తమిళనాడు, గోవా, మహారాష్ట్రలో పర్యటించి 2024 జనవరి 1 వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో,ఎం ఎం ఎస్ వై స్కీమ్‌లపై ప్రచారంతో పాటు రైతుల మాదిరిగానే మత్స్యకారులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. 10 తీర ప్రాంత రాష్ట్రాలలోని 88 ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గుజరాత్ లోని మాండ్వి నుంచి మొదలైందన్నారు.చెన్నై పోర్ట్ నుంచి ప్రారంభమైన పదో దశ సాగర్ పరిక్రమ కార్యక్రమం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, కొత్తపట్నం, చీరాల వాడరేవు, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్, గిలకలదిండి గ్రామం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్, ఆక్వా ప్రాసెసింగ్ ప్లాంట్స్, ఆపరేషన్-20 ద్వారా రూ 20 వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారుమత్స్యకారుల సమాజ అభివృద్ధికి వికేంద్రీకృతఈకార్యక్రమాలనుకేంద్రం నిర్వహి స్తుందన్నారు. మత్స్యకారుల మెరుగైన జీవనోపాధి,ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాలా దంపతులు, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు, ఏపీ మత్స్యశాఖ కమిషనర్ కె.కన్నబాబు, జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి వరప్రసాద్, భీమవరం ఆర్టీవో కె.శ్రీనివాసులు రాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె. సంగీత్ మాధుర్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, అప్సర వైస్ చైర్మన్ వడ్డే రఘురాం, రాష్ట్ర బిజెపి కార్యదర్శి డిహెచ్ శ్రీనివాస్ వర్మ, ట్రైడర్స్ అసోసియేషన్, ఎక్స్ పోర్ట్ ప్రతినిధులు, ఆక్వా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరంకుశ వైసిపి ప్రభుత్వ కోరలు ఊడి పోయాయి

**యువత సేవాభావం కలిగి ఉండటం అభినందనీయం**
**మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**




**ఏలూరు కార్పొరేషన్, మేజర్న్యూస్:** చింతమనేని జన్మదినోత్సవం సందర్భంగా ఏలూరు సర్వజన ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం నిర్వహించిన పెదవేగి మండలం కొప్పులవారి గూడెం యువత - యువత సేవా స్ఫూర్తిని చింతమనేని ప్రభాకర్ అభినందించారు. ప్రజా వ్యతికరేక నిర్ణయాలతో, అవినీతి, అక్రమాలను యథేచ్ఛగా కొనసాగిస్తూ నిరంకుశ పాలన అందిస్తున్న వైసిపి ప్రభుత్వ కోరలు ఊడి పోయాయని, రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని మాజీ ప్రభుత్వ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈనెల 3వ తేదీ బుధవారం జరగనున్న చింతమనేని ప్రభాకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెదవేగి మండలం కొప్పులవారి గూడెంకి చెందిన చింతమనేని యువసేన ఆధ్వర్యంలో ఏలూరులోని సర్వజన ఆసుపత్రిలో సామూహిక రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చింతమనేని ప్రభాకర్ రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణం చేసినట్లే అని, యువత సేవా స్ఫూర్తిని కలిగి ఉండటం అభినందనీయం అని అన్నారు.కొప్పులవారి గూడెం యువత చలపాటి శేఖర్, తాటిగడప నాగరాజు, యర్రా నవీన్, ఉప్పులూరి నవీన్, ముసునూరి రమేష్, సాతునూరి పవన్, బడుగు శివ, యంత్రపాటి రాజాబాబు, యంత్రపాటి రవితేజ, కంగాల శ్యాంలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పెదవేగి, దెందులూరు, పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధ, మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), లావేటి శ్రీనివాస రావు, సమన్వయ కమిటీ తాతా సత్యనారాయణ, నేతల రవి, గుత్తా అనిల్, మోరు శ్రావణి, తెలుగు యువత అధ్యక్షుడు మోతుకురి నాని,పసుమర్తి మధు, దేవరపల్లి ఆదాం సహా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.